నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం మార్చి 15, 2025 www.navatelangana.com

నార్కట్‌పల్లికి బస్సు సౌకర్యం



నవతెలంగాణ-చండూరు

చండూరు నుండి నార్కట్‌పల్లికి మునుగోడు మీదుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని చండూరు ఆర్టీసీ కంట్రోలర్ సామ రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి డిపోకు చెందిన ఈ బస్సు చండూరు నుండి ప్రతిరోజు ఉదయం 8, 11 గంటలకు మధ్యాహ్నం 2 గంటలకు సాయంత్రం 5 గంటలకు మొత్తం నాలుగు ట్రిప్పులు మునుగోడు మీదుగా నార్కట్‌పల్లికి వెళ్తుందన్నారు.యాదగిరిగుట్ట, మోత్కూరు, సూర్యాపేట, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ బస్సు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. చండూరు నుండి ఉదయం 10 గంటలకు మునుగోడు మీదుగా నల్లగొండకు మధ్యాహ్నం ఒంటిగంటకు నాంపల్లి మీదుగా మల్లేపల్లికి దేవరకొండ డిపో వారు బస్సు నడుపుతున్నట్టు తెలిపారు.ఆటోలను ఆశ్రయించకుండా బస్సులను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.

హోలీ సంబురాల్లో పాల్గొన్న దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

హోలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ తన స్వగృహంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలతో కలిసి సాంప్రదాయ రంగులతో హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దీపావళి తర్వాత అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో హోలీ పండుగ ఒకటన్నారు.హిరణ్యకశిపుడి రాక్షస సోదరి హెూళిక ప్రహ్లాదుడిని చంపడానికి అత్నని తీసుకొని మంటల్లో దూకగా విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడగా రాక్షసి హోలీక మంటల్లో కాలిపోతుందన్నారు. హోలీక దహణమైన రోజునే హోలీ అని పిలుస్తారన్నారు. అందరూ సంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.



తుంపర సేద్యం..మెట్ట రైతుకు లాభం

- వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడలకు ఇది తార్కాణం
- సులభ పద్ధతి,తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడులు
- ఆరుతడి పంటలకు డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకం పై రైతుల ఆసక్తి



నవతెలంగాణ-పెద్దవూర

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పోకడలను రైతులు అనుకరిస్తున్నారు. సులభ పద్ధతిలో వ్యవసాయ చేయడం, తక్కువ ఖర్చు, శ్రమతో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసుకునేందుకు సూక్ష్మ, తుంపర సేద్యం ఎంతో దోహదపడుతుంది. సాగునీటి ఎద్దడి ఉండే మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో తుంపర సేద్యం ద్వారా రైతులు అధిక లాభాలను అర్జించే అవకాశం ఉంది. రైతులను తుంపర సేద్యం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం కూడా సబ్సిడీలు ఇచ్చి అందుకు సంబంధించిన పరికరాలను అందిస్తోంది. ఆరుతడి పంటలైన వేరుశనగ, శనగ, మొక్కజొన్న, బబ్బెర, కందులు, పెసర, పత్తి, పలు కూరగాయలు, ఆకుకూర పంటలను తుంపర సేద్యం ద్వారా ఉట్లపల్లి, పర్వేదుల, వెల్మగూడెం, పులిచర్ల గ్రామాల్లోకి విరివిగా పంటలు సాగు చేశారని మండల వ్యవసాయాధి కారి సందీప్ రెడ్డి చెబుతున్నారు. తుంపర సేద్యం డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకం ముఖ్యమైనవిగా చెప్పొచ్చు. డ్రిప్ విధానంలో పంటలోని ప్రతి సాలుకు సన్నని పైపు అమర్చి ఒక్కో చుక్క నీరు మొక్క మొదలులో పడేలా చేయడం, స్ప్రింక్లర్ల విధానంలో పంటలో పెద్ద పైపులు వేసి స్ప్రింక్లర్ హెడ్ ద్వారా నీటిని విరజిమ్మి పంటకు నీరందించడం జరుగుతుంది.

స్ప్రింక్లర్ల అమరికలో మూడు విధానాలు

స్ప్రింక్లర్లను మూడు విధాలుగా పంట పొలాల్లో అమర్చుకునే అవకాశం ఉంది. శాశ్వతంగా పైపులను భూమిలో పాతిపెట్టి స్ప్రింక్లర్ హెడ్‌లను అమర్చి నీటిని విరజిమ్మడం మొదటి విధానం, అయితే కొన్ని పైపులను మాత్రం భూమి లోపల ఉంచి మిగతా పరికరాలను బయట ఉంచి మొక్కలన్నింటికీ తుంపర్లు పడేలా అమర్చుకోవడం రెండో విధానం, ఇక స్ప్రింక్లర్ పైపులన్నీ భూమిపైనే ఉంచి పంటకు నీరందించడం మూడో విధానంగా చెప్పొచ్చు,ఈ విధానం ద్వారా పైపులను ఒకచోట నుంచి మరో చోటికి తరలించి వీలైనన్నీ పంటలకు తుంపరసేద్యం ద్వారా నీరందించేందుకు వీలవుతుంది. స్ప్రింక్లర్‌లో ముఖ్యమైనది స్ప్రింక్లర్ హెడ్. ఇందులో రెండు రంధ్రాలు ఉంటాయి. ఒకటి 4 నుంచి 5.6మిల్లీమీటర్ల సైజు ఉండగా ఇంకోటి 3.13 మిల్లీమీటర్ల సైజు ఉంటుంది. ఎక్కువ పీడనం గల స్ప్రింక్లర్ సుమారు 35 మీటర్ల వ్యాసం కలిగిన భూమిని తడుపుతుంది. తక్కువ పీడనం గల స్ప్రింక్లర్ 30మీటర్ల వ్యాసం గల భూమిని మాత్రమే తడుపుతుంది.

తక్కువ ఖర్చుతోనే స్ప్రింక్లర్ల ఏర్పాటు

తుంపర సేద్యంలో భాగంగా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ఖర్చు కూడా తక్కువే అని చెప్పొచ్చు. ఎకరం భూమిలో పంట సాగు కోసం స్ప్రింక్లర్ల పైపులు కొనుగోలు చేసేందుకు రూ.6వేల నుంచి రూ.6,600ల వరకు ఖర్చవుతుంది. రెండు ఎకరాలకు రూ 07 వేల నుంచి రూ.08 వేల వరకు, మూడు ఎకరాలకు రూ.9వేల నుంచి రూ.10వేల వరకు, నాలుగు ఎకరాలకు రూ.11వేల నుంచి రూ.13 వేల వరకు ఖర్చవుతుంది. పైపుల సైజులను బట్టి ఖర్చులోనూ తేడాలు ఉంటాయి. అయితే రైతులు కొనుగోలు చేసిన స్ప్రింక్లర్ పైపులు, హెడ్ వాల్వ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటే ఎక్కువ రోజులు ఎలాంటి అవాంతరం లేకుండా పంటలను నీటిని అందించవచ్చు. స్ప్రింక్లర్లలో ఇంపాక్ట్ స్ప్రింక్లర్లు, మైక్రో స్ప్రింక్లర్స్, పార్ట్ సర్కిల్ స్ప్రింక్లర్స్, పర్‌ఫోరేటెడ్ పైపులు, జెట్ స్ప్రింక్లర్స్, పాపప్ స్ప్రింకర్స్, రెగ్యులేటెడ్ స్ప్రింక్లర్స్ తదితర రకాలు ఉంటాయి.

బిందు, తుంపర సేద్యం వల్ల కలిగే లాభాలు

తుంపర సేద్యం విధానంలో పంట పొలంలో పొలం గట్లు, కాల్వలు, మడులు చేయాల్సిన అవసరం ఉండదు. దీంతో రైతుకు ఉన్న భూమి విస్తీర్ణం మొత్తం పంట సాగు చేయవచ్చు. సంప్రదాయ నీటి పారకం విధానంతో పొలం గట్లు, కాల్వ గట్లకు సుమారు 35శాతం నీరు వృథాగా పోతుంది. స్ప్రింక్లర్ల వాడకంలో ఈ నష్టం ఏమాత్రం ఉండదు.రైతు సాగు చేసిన పంటకు నీటిని తరచూ అవసరమైన పరిమాణంలో ఇవ్వడం వల్ల పంట ఏపుగా పెరిగి దిగుబడులు కూడా సాధారణం కంటే 5 నుంచి 20 శాతం వరకు అదనంగా వస్తాయి. స్ప్రింక్లర్ పద్ధతి ద్వారా భూమి లోపలి పొరల్లోకి నీరు వెళ్లకుండా మొక్కల వేళ్ల వరకే వెళ్లి మొక్కకు కావాల్సిన నీరు అందుతుంది. ముఖ్యంగా ఇసుక నేలల్లో ఈ పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది.మొక్కలకు అవసరమైన నీటిని ఎక్కువసార్లు తక్కువ మోతాదులో ఇవ్వొచ్చు.స్ప్రింక్లర్ల నుంచి వెలువడే మృదువైన నీటి తుంపర్ల వల్ల భూమిపై నీరు నిల్వ ఉండదు, మట్టి గడ్డ కట్టదు. అవసరమైన నిష్పత్తిలో నీరు, గాలి భూమిలో ఉంటూ విత్తనాలు ఆరోగ్యంగా మొలకెత్తి పంట దిగుబడి కూడా పెరుగుతుంది.

ఎగుడు, దిగుడుగా ఉన్న నేలల్లోనూ పంటలు పండించొచ్చు

స్ప్రింక్లర్ల ద్వారా ఎగుడు, దిగుడుగా వున్న నేలల్లో పంటలు పండించవచ్చు స్ప్రింక్లర్ ద్వారా నీరు వర్షంలా పడటంతో పంట చుట్టుపక్కల వాతావరణం చల్లగా మారి అధిక ఉష్ణోగ్రతల నుంచి పంటను కాపాడుకోవచ్చు.డ్రిప్ సిస్టం ద్వారా పలు రకాల పండ్లతోటలను విరివిగా పెంచుకునే అవకాశం ఉంది.బిందు సేద్యం(డ్రిప్)వల్ల 30 నుంచి 40 శాతం కరెంట్, 30 నుంచి 40 శాతం ఎరువులు ఆదా అవుతాయి.ఎత్తు పల్లాలు ఉన్న భూముల్లోనూ అన్ని మొక్కలకు ఒకే మోతాదులో నీరు అందడం వల్ల పంట ఏపుగా పెరుగుతుంది. బిందుసేద్యంతో భూమి కోతకు గురికాకుండా, భూసారం కోల్పోకుండా, పంటకు చీడపీడలు రాకుండా ఉంటుంది.

ఎంఎం ఖాన్ సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) నాయకుడిగా ఎంఎం ఖాన్ చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని అశోక్ నగర్‌లో ఎంఎం ఖాన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్‌గా అశోక్ నగర్ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. పేద ప్రజల సమస్యల పరిష్కార కోసం నిరంతరం శ్రమించారని తెలిపారు. సీఐటీయూ నాయకుడిగా, అవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డారని చెప్పారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. అంత్యక్రియలు పూర్తి అయ్యేంతవరకు జూలకంటి ఉన్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాషం, డా.మల్లు గౌతమ్ రెడ్డి, అయూబ్, గాదె పద్మ, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హమీదోద్దీన్, ఖాజా నజిమోద్దిన, మాజీ కౌన్సిలర్ ఇలియాజ్,



క్రికెట్ జాని, మాక్దుం, నాయకులు వెంకట్ రెడ్డి, ప్రసాద్, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో వసంతోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో వసం తోత్సవ వేడుకలు మండల విద్యాధికారులు ఎల్ బాలు ఎల్ వెంకన్న, భూక్య లక్ష్మణ్ నాయక్ గుడిపాటి కోటయ్య, కోలరాంరెడ్డి, రాజు మైనం కృష్ణయ్య ఏ కురువ నాయక్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మందులు అశోక్ కుమార్ వెంకటరెడ్డి రాంరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిరంజన్ రెడ్డి పులిపాటి సత్యనారాయణ, రమేష్ రంగారెడ్డి వడ్డగాని జానయ్య శ్రీనివాస్ బాలు సుదర్శన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి శంకర్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం దోపిడీకి గురౌతున్న వినియోగదారుడు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నానాటికి దిగజారుతున్న నేటి సమాజంలో వినియోగదారుడు అనుక్షణం దోపిడీకి గురవుతూనే ఉన్నాడని వినియోగదారుల సంఘం డివిజన్ కార్యదర్శి చీతిరాల సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఉదయం లేచిన నాటి నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతిరోజు ప్రతిచోట ఏదో ఒక రకంగా వినియోగదారులు మోసపోతున్నారని అన్నారు. ఆహార పదార్థాలలో కల్తీ, తూనికలలో మోసం, ఏది కొందామన్న ఏది తిందామన్నా వినియోగదారుడు భయపడుతున్నాడని అన్నారు. చట్టాలు ఉన్నా పరిష్కార మార్గాలు అయితే కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీ పొడిలో కల్తీ, ఆకుకూరలు తిందాం అన్నా అందులో పురుగుమందు అవశేషాలు, అల్లం పేస్టులో భయంకరంగా కల్తీ కలుస్తున్నట్లు తెలుస్తుందన్నారు. సంబంధిత అధికారులు వినియోగదారుల హక్కులను పరిరక్షించాలన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

నవతెలంగాణ-పెద్దవూర

ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యాల్లోని అన్ని పాఠశాలల్లో నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి తరి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల్లో అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఒంటిపూట బడులు వచ్చేనెల 23 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు యథావిధిగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామని వివరించారు. అయితే 10వతరగతి పరీక్షా కేంద్రాలుండే పాఠశాలల్లో మాత్రం ఈనెల 21 నుంచి వచ్చేనెల 4వరకు మధ్యాహ్న 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయని తెలిపారు.

నేడు గరుడ ముద్ద

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో కొలువైన శ్రీ సాలగ్రామ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 6: 00గ.లకు గరుడ ముద్ద కార్యక్రమం అత్యంత రమణీయంగా నిర్వహించబడును.ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు విశేషంగా తరలివస్తారు.స్వామి వారి గరుడ ముద్ద పొందిన స్త్రీలకు సంతానం కలుగునని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సకలశుభాలు చేకూరుతాయని నమ్మకం.

గద్దపాటి సుందర్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన గద్దపాటి సుందర్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు యలపురెడ్డి సైదిరెడ్డి, మండలం కృష్ణ, చెరుకు వేంకటాద్రి , గిద్ద అంజయ్య, యేసు, చౌగొని శంకర్, మండలం సతీష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయింపు

నవతెలంగాణ-నకిరేకల్



మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీనికి నిరసనగా బీర్ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయించి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్న స్వేచ్ఛను హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, కట్టంగూరు మాజీ మండలాధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకటాద్రి, నాయకులు బొడ్డు వెంకన్న, మేకల దేవయ్య, జెర్రిపోతుల అంజయ్య, చౌగోని శంకర్, వంటెపాక సుందర్, వెంకన్న, గిద్దె అంజయ్య, మండల కృష్ణ, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కేతెపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలకు గురైన సంఘటన కేతపల్లి మండలంలోని ఉప్పలపాడు బస్టాప్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై శివతేజ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వడ్లపూడి రవికిరణ్ హైదరాబాదులోని కూకట్‌పల్లి నుంచి విజయవాడకు తన సొంత కారులో బయల్దేరారు. కేతేపల్లి మండలంలోని ఉప్పలపాడు బస్ స్టేజి సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న డీసీఎం వ్యాన్‌ను వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ వడ్లపూడి రవికిరణ్ తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కవయిత్రి మొల్లమాంబకు నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గురువారం రోజు కుమ్మర సంఘ భవనం, నార్కట్‌పల్లి నందు కుమ్మర్ల ఆడపడుచు, కవయిత్రి మొల్లమాంబ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాధారపు బిక్షపతి, నార్కట్ పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, మండల కోశాధికారి మిడిదొడ్డి రాజు, పట్టణ నాయకులు రాధారపు దేవయ్య, బండారు సత్యనారాయణ, నిమ్మనగోటి శివశంకర్, మాసంపల్లి సురేందర్, రాధారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి ధ్వజస్తంభం ఏర్పాటు చేయిస్తా

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పులిచర్ల పంచాయతీ పరిధిలోని కలసానివారి గూడెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించబోతున్న రామాలయ నిర్మాణం గురించి అడిగి తెలుసుకుని గ్రామస్తుల కోరిక మేరకు సొంత ఖర్చులతో ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తామని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి హమీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, కలసాని తిరుమలయాదవ్, రాయినబోయిన పరమేష్, కలసాని ఆంజనేయులు యాదవ్, గుడారి వెంకటేశ్వర్లు, రాయినబోయిన లింగయ్య, కలసాని కొండలు, కలసాని సతీష్ యాదవ్, కలసాని సైదులు యాదవ్, కలసాని శ్రీను, కలసాని మట్టయ్య,కలసాని గోపాల్, కలసాని ముత్యాలు, కలసాని చిన్న నరసింహ, కొట్టే వీరయ్య, రాయినబోయిన వెంకన్న, రాయినబోయిన సైదులు, రాయినబోయిన పెద్ద లింగయ్య, రాయినబోయిన వెంకటయ్య, కలసాని మల్లయ్య, రాయినబోయిన నరసింహ, గజ్జల నాగార్జునరెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి, గజ్జల శివారెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని ఎమ్మెల్సీ సభ్యులు ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముప్పారం గ్రామంలో శాలివాహనుల కాలంలో నిర్మించిన 903 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయం అలివేలుమంగా సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు నడుమ వేద పండితులు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రో త్సవాల నడుమ తిరు కళ్యాణంలో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చరిత్ర గల దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, పూజలు చేయడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. అంతకు



ముందు మార్కెట్ కమిటీ చైర్మెన్ అంకతి సత్యం కల్యాణ మహెూత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ ఎడవెల్లి విజయ్‌కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, నిడమనూరు ప్యాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ భాస్కరి నాగేంద్ర నారాయణ,మేకల అనిల్, ఆలంపల్లి కృష్ణ, అలంపల్లి ప్రసాద్, కోట్ల సైదులు మాజీ దేవస్థాన కమిటీ చైర్మెన్ మేరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా వాడవాడనా హోలీ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనిర్వహించారు. పోలీస్ అధికారులు ,సిబ్బంది ఉత్సాహంగా, సంతోషంగా హోలీ వేడుకలలో పాల్గొన్నారు.ఎస్పీ శరత్ చంద్రపవార్ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శివరాంరెడ్డి,సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు నిర్వహించారు.పండుగ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రపవార్ లు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఏడాదికోసారి వచ్చే హోలీ దీపావళి లాంటి అన్ని పండగలను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిపి నిర్వహించుకోవడంలో ఆనందం ఉంటుందన్నారు.ఈ పండుగ జిల్లా ప్రజలకు సుఖసంతోషాలను కలిగించాలని, అలాగే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఎస్పీ శరత్ చంద్రపవర్‌తో పాటు జిల్లా కలెక్టర్ భర్త ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రా, కలెక్టర్ కుటుంబ సభ్యులు, ఎస్పీ కుటుంబ సభ్యులు, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్,తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పట్టణంలో శుక్రవారం రంగుల పండుగ హోలీని పార్టీలకతీతంగా ధనిక పేద అనే తారతమ్య భేదం లేకుండా ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్,దూదిమెట్ల వెంకన్న, తెలుసరి నర్సింహ, చిలుక శ్రీను, బొబ్బలిమధు, జాలశివ, బోడ చంద్రశేఖర్,ముక్కిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : పార్టీలకతీతీతంగా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్న పెద్ద యువతి యువకులు, అధికారులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా వేడుకలను జరుపుకున్నారు.ఒకరికొకరు రంగులు చల్లుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డ్యాన్సులు చేశారు. యువకులు ద్విచక్ర వాహనాలపై వీధుల్లో కేరింతల కొడుతూ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్ కోడివెంకన్న, అనంత చంద్రశేఖర్‌గౌడ్, కొత్త పార్టీ సతీష్, సంగుజానయ్య, నల్లగంటి మల్లేష్,గండూరి జనార్ధన్, నల్పరాజు సతీష్ చంద్రశేఖర్, కల్లెట్ల మారయ్య, ఐతరాజుమల్లేష్, పున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి: కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువతీ యువకులు చిన్నారులు రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతల కొడుతూ ఆనందాన్ని పంచుకున్నారు.ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిట్యాల: కుల మతాలకతీతంగా , వయస్సు తో వ్యత్యాసం లేకుండా, స్నేహ సంబంధాలు పెంపొందించే విధంగా హోలీ పండుగ ఉపయోగపడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల పట్టణకేంద్రంలో హోలీ సంబురాల్లో ఆయన పాల్గొని వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులతో కలిసి రంగులు చల్లారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పొన్నం లక్ష్మయ్య,ఆగు అశోక్, కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె.ఇబ్రహీం, జిట్ట శేఖర్,బీఎస్పీ నాయకులు గ్యార శేఖర్,కేవీపీఎస్ నాయకులు గాదెబలేష్, ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుక్కల ముత్యాలు,జిట్టస్వామి,బరాలయాదగిరి, చంద్రగిరిరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో......

చిట్యాల మండలకేంద్రంలో జరిగిన హోలీ సంబురాల్లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ పాల్గొన్నారు.రసాయన రంగులతో కాకుండా ప్రకృతి సిద్ధంగా లభించే మోదుగు పూల నీళ్లతో రంగు తయారు చేసి విద్యార్థులు, మహిళలతో కలిసి హోలీ ఆడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రకరకాల రంగులు చల్లుకోవడం వల్ల చర్మవ్యాధులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమాదేవి, ఇందిరా, నీలమ్మ, లక్ష్మి బాలనర్సమ్మ, మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలోని పెద్దవూర, వెల్మగూడెం, పులిచర్ల, ఉట్లపల్లి, కుంకుడుచెట్టుతండా, బట్టుగూడెం,అన్ని గ్రామాల్లో హెూలీ సంబురాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హోలీ పండుగ సందర్భంగా యువతీ



నల్లగొండలో..

యువకులు రంగులతో ముంచెత్తారు. యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు. యువత బ్యాండ్



మిర్యాలగూడలో..

మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు.వెల్మగూడెం గ్రామంలో యువకులందరూ కలిసి హెూలీ సంబరాలుభారతదేశ సంస్కృతిలో భాగమైన హెూలీ పండుగ సందర్భంగా అందరూ యువకులందరూ ఆనందోత్సవాలతో ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచిరెడ్డి లక్ష్మారెడ్డి, బిజెపిమండల ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల సర్వేష్, మాజీ టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టే రామలింగయ్య, కోట శ్రీను, చిట్టిమల్ల లక్ష్మణ్, చిట్టిమల్లశివ, కోట్లఏడుకొండలు, బొడ్డుసత్యనారాయణ, కొమ్మగొని సతీష్, చిట్టిమల శివ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మున్నా కాంప్లెక్స్ సెంటర్లో గురువారం రాత్రి 12 గంటలకు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరో కార్ రమేష్ జి ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి రామాంజనేయులు, చంద్రమౌళి నాయక్, మంజల జనార్దన్ ,మండల జనార్ధన్, శేఖరచారి, మున్నా భాయ్, దేశీయ నాయక్, మోహన్‌గౌడ్, పి సత్యనారాయణ, పిట్ట సైదులు,ఎల్లయ్య, దుర్గయ్య, ఆర్టీసీ వెంకటేశ్వర్లు, ముత్యం రెడ్డి, రామస్వామి, శివా నాయక్ ,హెూటల్ శ్రీను ,సతీష్ ,రాజా ,రామకృష్ణ ,అంజయ్య ,డ్రైవర్ వెంకటేశ్వర్లు, గాజుల రాము, యోహాన్ ,సతీష్ ,సంఘమిత్ర ఈవో వెంకటయ్య, మధు ,వర్తక సంఘం నాయకులు మంచి కంటి కిషోర్, సాయి, హరినాథ్ ,హెూటల్ ముత్తు, రాములు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో హెూలీ పండుగను జరుపుకున్నారు.

మిర్యాలగూడ: మిర్యాలగూడ డివిజన్లో హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు పురుషులు వివిధ రకాల రంగులు పూసుకొని హోలీ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోలీస్ సందర్భంగా పట్టణంలో విద్యా, వ్యాపార సముదాయాలు పూర్తిగా మూసివేశారు. ఈ సంధర్భంగా బంజారా ఉద్యోగుల,ఉపాధ్యాయులు, మహిళలు ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి ఐఏఎస్ అధికారి అమిత్ నారాయణ కలిసి హోలీ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్ నాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,రవి నాయక్, రవితేజనాయక్, నాగు నాయక్,బాలాజీ,లక్ష్మణ్, కృష్ణకాంత్, మక్లా, సైదులు, మత్రు, భీమ్లా, వెంకన్న శ్రీనివాస్, రాజు, హరి, కొట్య నాయక్, సీతారాం, రాము, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్: రంగుండ్ల గ్రామంలో మండల కాంగ్రెస్



చిట్యాలలో..

నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ పాండునాయక్ మాట్లాడుతూ... కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ హోలీ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుడుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆంగోత్ సర్దార్ నాయక్ , శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, శ్రీనునాయక్, మహేష్‌నాయక్, బాబురావునాయక్, రవినయక్, లక్పతినాయక్ , హెల్పర్ లచ్యా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-నూతనకల్

సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మండల కమిటీ సభ్యులు గాడ్డుల లింగరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారెంటీలను 420 హామీలను ఎండగాడుతూ ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను వివరిస్తూ ఉన్నారని ఉద్దేశపూర్వకంగానే అతని సస్పెండ్ చేశారని ఆరోపించారు అక్రమ సస్పెంటలతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని అన్నారు ఇప్పటికైనా స్పందించి గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జేఎల్ పరీక్షలో రవీందర్‌కు 18వ ర్యాంక్

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రానికి చెందిన ఆడపు రవీందర్‌కు 2023 సంవత్సరంలో ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ లెక్చరర్స్ పరీక్షల్లో రాష్ట్రంలో మల్టీ జోన్-2లో 18వ, ర్యాంకు సాధించాడు. రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆడెపు రవిచందర్ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జువాలజీ లెక్చరర్‌గా విధుల్లో చేరారు. కాగా ఈ నెల 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. కళాశాలలో విధుల్లో చేరిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, వైస్ ప్రిన్సిపాల్ సైదులు శాలువా కప్పి సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన రవీందర్ స్కూల్ ఉపాధ్యాయునిగా ప్రైవేట్ పాఠశాలల్లో పని చేశారు అనంతరం ప్రవేట్ కాలేజీల్లోగా లెక్చరుగా పనిచేస్తూ నేడు ఒక ప్రభుత్వకళాశాల ఉపాధ్యాయునిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.


మండుతున్న ఎండలు..!

- దాహార్తితో ప్రజల ఇక్కట్లు
- నిర్మానుష్యంగా మారుతున్న పలు రోడ్లు
- అత్యధికంగా మద్దిరాలలో 40.7 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- అత్యల్పంగా గరిడేపల్లిలో 34.5 ఉష్ణోగ్రత నమోదు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో మండే ఎండలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు ఆది నుండే దంచి కొడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటలు దాటిందంటే బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. పిల్లలు, వృద్దుల పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది.ఏప్రిల్, మే నెలలో కొట్టాల్సిన ఎండలు మార్చిలోనే దంచి కొడుతుండడంతో మండే ఎండలను భరించలేక కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇళ్లకే పరిమిత మవుతున్నారు. గత కొన్ని రోజుల నుండి ఎండ 35 నుండి 37, 39 డిగ్రీల నుండి ఏకధాటిగా 40డిగ్రీలకు పెరుగుతూ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తూ వచ్చినది. కాగా గత రెండు మూడు రోజుల నుంచి 40 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుండి మెల్లిమెల్లిగా ఎండ ప్రారంభమై మధ్యాహ్నం వరకు ఆ వేడి అధికమై ప్రజలను అతలాకుతలం చేస్తున్నది.పలు అవసరాల నిమిత్తం గ్రామ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చే ప్రజలు దాహార్తి తో అలమటిస్తున్నారు. పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలతో పాటు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ప్రతి సంవత్సరం ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూభాగం వేడెక్కుతోంది.



రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్న ప్రజలు

జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో జిల్లాలోని మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. అత్యధికంగా మద్దిరాలలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదేవిధంగా తిరుమలగిరి మండలంలో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మోతెలో 40.6, పెన్పహాడ్‌లో 40.5, మెల్లచెర్వులో 40.3, హుజూర్నగర్‌లో 40.0, మట్టంపల్లిలో 39.7, కోదాడలో 39.7, చివ్వెంలలో 39.6, నూతనకల్ 39.6లో, మునగాలలో 39.5, చింతలపాలెంలో 39.5, మట్టంపల్లిలో 39.5, చిల్కూరు మండలం లో 39.4, ఆత్మకూర్ లో 39.3, పాలకీడు లో 39.2, తుంగతుర్తి లో 38.9, గరిడేపల్లిలో 38.8, సూర్యాపేటలో 38.6, మోతెలో 38.5, నాగారంలో 38.2, నేరేడుచర్లలో 37.9, అనంతగిరిలో 37.7, జాజిరెడ్డిగూడెంలో 37.6, అత్యల్పంగా గరిడేపల్లి మండలంలో 34.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమనార్హం. దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి. అదే విధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి. ఇదిగాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సిసి రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది.

జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్తోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎండలు మండి పోతుండడంతో జనం ఉదయం నుండి బయటకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార సంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. అత్యవసర పనులపై బయటికి వెళ్ళితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మార్చి నెలలోనే మండు తుండటంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎండల తీవ్రతను ఎదుర్కొంటున్నారు. ఇంట్లో వండిన ఆహారం తీసుకోవడం, శుభ్రమైన నీరు ఎక్కువగా తాగడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో, ఎండల తీవ్రతను తగ్గించుకోవడానికి ప్రజలు శీతల పానీయాలు, కూలర్లు, ఏసీలు ఉపయోగిస్తున్నారు. ఫలితంగా విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. కాబట్టి, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్యుల సూచనలు పాటించడం, శుభ్రమైన నీరు తాగడం, ఎండలో ఎక్కువ సేపు ఉండకపోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవ్యక్తులు క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కేసారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ సుష్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని కేసారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో జాతీయ క్షయ నిర్మూలన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆయాసం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం వంటి లక్షణాలున్న వాళ్ల రక్త పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలన్నారు. అశ్రద్ధ వహిస్తే టిబి వ్యాధి వచ్చే అవకాశం ఉన్నది. టిబి నిర్ధారణ అయితే ఆరు నెలలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా దీర్ఘాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సోకే ప్రమాదం ఉందని 60 సంవత్సరాలు పైబడిన వారు స్ట్రీట్ వెండర్స్, గతంలో టీబీ మందులు వాడిన వారు ధూమపానం, మద్యపానం సేవించువారు ఫ్యాక్టరీలలో పనిచేసే వారిలో లక్షణాలు ఎక్కువగా ఉంటున్నాయని వీరు వెంటనే కళ్ళే (తెమడ)పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ శిబిరంలో 50 మందికి చమడ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్ రెడ్డి, విజయ లక్ష్మి, ఉపేంద్ర రాజ్‌కుమార్ విజయ ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా షీ టీం అధ్వర్యంలో విద్యార్థుల భద్రత, మహిళా భద్రత, చట్టాల అమలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై నీలిమ మాట్లాడుతూ.. మహిళల, విద్యార్థుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ కృషి చేసున్నదన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు కలిగి ఉండాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని అన్నారు. మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళా, విద్యార్థుల భద్రతలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి అన్నారు. తోటి విద్యార్థులతో మంచిగా ప్రవర్తించాలి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మన తల్లిదండ్రులకు ఆదర్శంగా ఉండాలి. ఇంటర్నెట్ ద్వారా మంచిని నేర్చుకోవాలి. సోషల్ మీడియా, ఇంటర్నెట్ కు బానిసలు కావద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ పేయింగ్ గేమ్స్ ఆడవద్దు, సైబర్ మోసాల బారిన పడకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నది అన్నారు.వేధింపులపై నిర్భయంగా పిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ సలహా బేగం, రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రహిముద్దీన్, కానిస్టేబుల్ రవి హోమ్ గార్డ్ మజీద్, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, కృష్ణ నాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలను ఆపాలి

నవతెలంగాణ-మునగాల

వర్గీకరణ చట్టం అమలు అయ్యేం తవరకు ప్రభుత్వం ఉద్యోగ ని యామకాలను ఆపాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ చేపట్టిన నిరసన దీక్షలు రెండవ రోజుకు చేరాయి. ఈ సందర్భం గా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీ య ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడం విడ్డూరంగా వుందన్నరు. మాదిగ ఉప కులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడివన దాఖలాలు లే వన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో మాదిగలు తాడో పేడో తేల్చు కునే రోజు అతి దగ్గర్లో ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుడిపూడి కనకయ్యలంజేపల్లి శీను,ఎం.ఎస్ పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి అంజయ్య మాదిగ,ఎమ్మా ర్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పా తకోట్ల నాగరాజు మాదిగ,మండ ల ఉపా ధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి వెంకటేశ్వ ర్లు, మిట్టగనుపుల రోశయ్య మా దిగ, ఎమ్మా ర్పీఎస్ నాయకులు జిల్లపల్లి సైదులు, చిర్రా గణేష్,వీర బాబు పాల్గొన్నారు.

కేటీఅన్నారంలో ఇసుక డంప్‌ల సీజ్

నవతెలంగాణ-సూర్యపేట రూరల్

ఎస్పీ ఆదేశానుసారం రూరల్ ఎస్సై ఎన్.బాలు నాయక్, ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, వారి సిబ్బంది సూర్యాపేట మండల పరిధిలోని కె.టి అన్నారం గ్రామం నందు అక్రమంగా నిల్వచేసిన డంపులను సీజ్ చేశారు. నిల్వ చేసిన వారి వివరాలు.. బైరెడ్డి చిన్న రెడ్డి నాలుగు ట్రిప్పుల ఇసుక, కప్పల సంజీవ యిరవై ఆరు ట్రిప్పులు, కప్పల సైదులు 6 ట్రిపులు, నంద్యాల రామ్ రెడ్డి 8 ట్రిపులు, కప్పల గురుమూర్తి 2 ట్రిపులు, శరభ చారి 4 ట్రిపులు, మొత్తం 50 ట్రిప్పుల ఇసుక ట్రాక్టర్ల డంపులను ఆర్ఐ గోపి ముత్తినేని శోభన్ బాబు, నాగయ్య పోలీస్ కానిస్టేబుల్ సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి కే.టీ అన్నారం సెక్రటరీ నవీన్‌కి అప్పగించనైనదనీ అన్నారు. ఇసుక అక్రమ రవాణా, గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట రూరల్ ఎస్సై ఎన్.బాలు నాయక్ తెలిపారు.

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ అనైతికం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనే శాసనసభ సమావేశాల నుండి సస్పెండ్ చేయటం అనైతికమని, తెలంగాణ మరుదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఉద్యమకారులు చిలకరాజ అజయ్ మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు దొడ్డ నరసింహారావు నియోజకవర్గం యువత అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరినైనా ప్రశ్నించే హక్కు వ్యక్తిగా ప్రతి వారికి ఉంటుందన్నారు. శాసనసభ పతి కిహక్కుల గురించి ప్రశ్నించినందుకు సభాపతి శాసనసభ్యులను సస్పెండ్ చేయడం అనైతికమన్నారు. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలను అర్ధసత్యాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని కుట్రపూరితంగానే రేవంత్ రెడ్డి సర్కార్ డైవర్షన్ డ్రామాతో సస్పెండ్ చేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, రాము, మహేష్, కొరివిరయ్య కూడా శ్రీను, జోగు వెంకన్న, డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, సుజాత, అంజిరెడ్డి, షేక్ అలీ, గీత, జయమ్మ, ధనమూర్తి పతపాటి రమ్య మాజీ వైస్ ఎంపీపీలు ,మల్లేపల్లి వీరబాబు ఎక్కడ సెంబిరెడ్డి వీరమల్ల సుందరయ్య, కృష్ణమోహన్ అశోక మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయశాంతికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట

ఎమ్మెల్సీగా విజయశాంతి ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర తెలంగాణ పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులతో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-కోదాడటౌన్



హిందూ ముస్లింల ఐకమత్యానికి సోదర భావానికి రంజాన్ మాస ఇఫ్తార్ విందులు ప్రతికలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బషీర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్‌లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో జానీ మియా జ్ఞాపకార్థం వారి కుమారులు రెహమత్ అలీ, అజ్మత్ అలీలు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని పెంచుతాయని దాన ధర్మాలకు కొలువైన రంజాన్ మాసంలో ఆర్థికంగా ఉన్న ముస్లిం సోదరులు పేదలకు చేయూతని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, రెహమత్ అలీ, అజ్మత్ అలీ, షేక్ అబ్బు బాజాన్ అలీమ్ రఫీ ఆరిఫ్ కలీం ఖాదర్ బషీర్ నిస్సార్ బడే మియా షాకీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల



ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి నేడు చేతులెత్తేశారని అన్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి నీటికి చాల మంది రైతులకు రుణ మాఫీ కాలేదని, రైతు భరోసా రాలేదని అన్నారు. వరి పంట చేతికందే సమయంలో నీళ్ళు లేక ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని లేని ఎడల రైతులతో ధర్నాలు రాస్తారోకోలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్, జిల్లా నాయకులు వడ్డాణం యతిరాజారావు, జలగం అచ్చయ్య తాడోజు విక్రమాచారి ముత్తినేని రమేష్, యాక స్వామి, వాసు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో కుంటుబడిన అభివృద్ధి

నవతెలంగాణ-చిలుకూరు



పల్లెల్లో అభివృద్ధి పను లు పూర్తిగా కుంటి బడిపోయాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పల్లెల్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 17 గ్రామాలలో ఏ గ్రామంలోకి వెళ్లిన అభివృద్ధి పూర్తిగా కుంటిబడిపోయిందన్నారు ప్రభుత్వ పథకాలు పూర్తిగా ఆగిపోయాయనిన్నారు. ప్రజలకు సొంతింటి కల లేకపోవడం రైతులకు పూర్తిగా రుణమాఫీ కాకపోవడం షాదీ ముబారక్ వంటి పథకాలు పూర్తిగా నిలిపివేయ బడినయి అన్నారు వేసవికాలం రావడంతో కొన్ని గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు సిపిఎం మాజీ ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి భాష్యం లింగ మల్లయ్య దొంగరి కోటేశ్వరరావు కందుల జయరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ చెల్లదు

- మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో నూతనంగా వేసిన కాంగ్రెస్ గ్రామ కమిటీ చెల్లదని, పాత కమిటీనే కొనసాగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్య గంగయ్య యాదవ్ కొనసాగుతారని అన్నారు. స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాలు లేకుండా నూతన కమిటీ ఆమోదం చెల్లదని, పార్టీ అదిష్ఠానం అనుమతి లేకుండా ఇష్టానుసారముగా ప్రవర్తిస్తే పార్టీ శాఖపరంగా చర్యలు తీసుకోబడతాయని, పార్టీ క్రమశిక్షణ ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల వెంకటేశ్వర్లు ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓగ్గు విశాఖ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు, ఎస్కే అన్వర్, మోసం వెంకటేశ్వర్లు, గుండె బంగ్ బాబు సోమపంగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని పేదలందరికీ రూ.12 వేలివ్వాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్‌లో శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాసపురం గ్రామంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యవసాయ కూలీల పని దగ్గరకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమి లేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్టు కాదని అన్నారు. ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలుగా నూటికి నూరు శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, కనీస కూలీ రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ రూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తంగేళ్ల గోపరాజు, ప్రజా సంఘాల నాయకులు మాదూరి నరసింహాచారి, కట్ట కృష్ణరావు, బిందు, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కూలీలు ఎస్. రాకేష్, బి. కనకయ్య వీరబాబు, నరేష్, లచ్చయ్య, సైదులు, పుష్ప, సూరమ్మ, సైదమ్మ, మోదాల్, రావనసమ్మ పాల్గొన్నారు.

మునగాలను కరువు మండలంగా ప్రకటించాలి



నవతెలంగాణ-మునగాల

మునగాల మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం కలకోవ గ్రామంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎండిన వరి పంటలను పరిశీలించారు. యాసంగిలో సాగుచేసిన వరి పొలాలు నీరులేక ఎండిపో యాయని చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రై తులు తిప్పలు పడుతున్నారని తెలిపారు. ఎండి పోయిన పంటల కు ముప్పై వేల నష్టపరిహారం అం దించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమ లు చేసి, పేదలను ఆదుకోవాలని సూచించారు.కలకోవ గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, ఓట్లు దండుకొని అధికారం చేపట్టిందని విమర్శించారు. హా మీలను అమలులో చేయడం లో విఫలమయిందన్నారు. అర్హులైన పేదలకీ ఇందిరమ్మ ఇండ్లు, ఉపా ధి హామీ తో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం అమలు చేయాలని, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు, వితంతువు, వృ ద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మం జూరు చేయాలని కోరారు. కేరళ తరహాలో 18 రకాలు నిత్యవసర సరుకులు ప్రజా పంపిణీ ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామా లలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకో వాలన్నారు.లేనియెడల రైతుల ను పెద్ద ఎత్తున సమీకరించి ఆం దోళన నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మండ వ వెంకటాద్రి, వెంకట కోటమ్మ, గ్రా మ శాఖ కార్యదర్శి జ్యోతి బాబు, పలువురు రైతులు,నాయకులు పాల్గొన్నారు.

'దళిత స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ రాజకీయాలు'

నవతెలంగాణ-సూర్యాపేట



మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ విషయంలో కాంగ్రెస్ దళిత స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడాన్ని దళితులుగా తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పెన్‌పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జిడి బిక్షంలు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని భయపెడితే ఇంకెవరు ప్రశ్నించరని అనుకోవడం ప్రభుత్వ అవివేకమన్నారు. 14 ఏండ్లు ఉద్యమం చేసి తెలంగాణను సాధించి దేశానికి రోల్ మోడల్ చేసిన కేసీఆర్‌ను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారని సరైన గుణపాఠం చెబుతారన్నారు. కాళేశ్వరం నీళు తెచ్చి రైతులకు ఇవ్వడంతో పాటు 24 గంటల ఉచిత కరెంటు అందజేసి పదేళ్లపాటు వ్యవసాయాన్ని సస్యశ్యామల చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి జగదీష్ రెడ్డిలదే అన్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొన్న సమస్యలపై ప్రశ్నిస్తే స్పీకర్ ను అవమానించాడని అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రిగా జగదీష్ రెడ్డి దళితుల అభ్యున్నతికి పాటు పడ్డారని పేర్కొన్నారు. ఎంతోమంది దళిత నాయకులను ప్రజా ప్రతినిధులుగా చేశాడన్నారు. సూర్యాపేట మున్సిపల్ జనరల్ స్థానంలో దళిత మహిళను మున్సిపల్ చైర్పర్సన్ చేస్తే ఆమెను దించేందుకు ప్రయత్నాలు చేసింది మీరు కాదా అని దుయ్యబట్టారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని స్పీకర్ కుటుంబానికి పెద్ద అని బాధ్యతగా వ్యవహరించాలని అన్నారే తప్ప అవమానించలేదన్నారు. దళిత యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిచ్చిన జగదీష్ రెడ్డి దళితులకు వ్యతిరేకం అనడం సిగ్గుచేటన్నారు. దళితుల మనోభావాలను మాజీమంత్రి జగదీష్ రెడ్డి నిజంగా దెబ్బతీసి ఉంటే మేము ఈ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడే వారం కాదన్నారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తి జగదీష్ రెడ్డి అని ప్రభుత్వం జగదీష్ రెడ్డికి క్షమాపణలు చెప్పి చాతనైతే సమస్యలపై చర్చకు వచ్చి మంచి పాలన అందించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, జిల్లా నాయకులు వల్దాస్ జానీ (జె), బత్తుల ప్రసాద్, ఉపేందర్, మాజీ సర్పంచ్ లు సుధాకర్ నెమ్మది నగేష్, మెట్టు వినోద్, మల్లేష్, నెమ్మది వీరబాబు, మంద కమలాకర్, మామిడి తిరుమలేష్, కనుక రేణుక, శ్రీను, సూరారపు జానయ్య, అనుమలపురి జానయ్య, నెమ్మది కృష్ణ, పరమేష్, రవి పాల్గొన్నారు.

గ్రూప్-3లో ఉద్యోగం సాధించిన వర్షిత



నవతెలంగాణ-మోటకొండూరు

శుక్రవారం విడుదల చేసిన గ్రూప్-3 ఫలితాలలో కాటేపల్లి గ్రామానికి చెందిన మంత్రి వర్షిత ఇప్పటి వరకూ వరుస ప్రభుత్వ ఉద్యోగాలతో ప్రభంజనం సృష్టించారు ప్రస్తుతం యాదాద్రి కలక్టరేట్‌లో రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ ఇప్పటివరకు నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు మొదట ఎక్సైస్ కానిస్టేబుల్, జూనియర్ అసిస్టెంట్, గ్రూప్-3 లో సీనియర్ అసిస్టెంట్, గ్రూప్-2లో మన జోన్‌లో ఉమెన్ విభాగంలో 4వ ర్యాంక్ సాధించి గెజిటెడ్ ఆఫీసర్‌గా ర్యాంక్ సాధించారు.ఈ విజయంలో నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం చాలా విలువైనదన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు.

మాజీ మంత్రి జానారెడ్డికి సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ కురువృద్ధుడు, మాజీమంత్రి కుందూరు జానా రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాదులో ఆయన నివాసం వద్ద శుక్రవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. శాలువాతో ఘనంగా న్మానించారు.హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. రాజకీయ అంశాల గురించి చర్చించారు.

గుండ్లగూడెం వాసి ప్రభుత్వ లెక్చరర్‌గా నియామకం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన ముస్త్యాల సుగందిని ఇటీవల పీజీ పీఎస్సీ ప్రభుత్వం ప్రకటించిగా లెక్చరర్ ఉద్యోగ నియామకాలలో సివిక్స్ విభాగంలో ఓపెన్ కేటగిరీలో 8వ ర్యాంకు సాధించింది. ప్రభుత్వ లెక్చరర్‌గా ఎంపికై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా హైదరాబాదు రవీంద్ర భారతిలో నియామక పత్రం అందు కున్నారు. కాగా తాను ఎంపిక కాబడిన గవర్నమెంట్ జూనియర్ కళాశాల(బాలికలు) ఫలక్‌నామా హైదరాబాదులో విధులలో చేరారు.సుగంధిని తల్లి దండ్రులు ముస్త్యాల రవికుమార్ నిర్మల, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తమ కుమార్తె లెక్చరర్‌గా ఎంపిక కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుగంధిని, తల్లిదండ్రులకు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అభినందనలు,హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.



పట్టపగలే క్షుద్రపూజల కలకలం

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో అయ్యప్ప టెంట్‌హౌజ్ ఆవరణలో శుక్రవారం క్షుద్ర పూజలు కలకలం రేపాయి.ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఒక ఎర్రని బట్టలో పసుపు, ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ లాంటి పదార్థాలు వదిలి వెళ్లారు. గమనించిన స్థానికులు ఘటనా స్థలం వద్దకు భారీగా చేరుకొని విషయంపై ఆరా తీస్తున్నారు.

ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బూర్గుకృష్ణారెడ్డి కోరారు.శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు,మసీదు గూడెం,శేరిల్ల గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.12, 13, 14వ తేదీలలో మండలంలోప్రజా సమస్యలపై ప్రజానాట్యమండలి జనచైతన్య యాత్ర గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించింది.ఈ సందర్భంగా ఆయన మండలకార్యదర్శి సైదులుతో కలిసి మాట్లాడారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదన్నారు.ఈ మండలంలో కెమికల్ కంపెనీల విషపూరితమైన కాలుష్యవాయువు అరికట్టాలని మూసీజలాల శుద్ధికరణ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని తెలిపారు. కాలుష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మూసీ ప్రక్షాళన, జల కాలుష్య నివారణ కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా మూసీ ప్రక్షాళనకు, జలాల శుద్ధికరణకు ఎస్టిపి ప్లాంట్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారో కూడా గుర్తించలేదని తెలిపారు. మండలవ్యాప్తంగా ప్రజలు వ్యక్తిగత సమస్యలైన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో లింకు రోడ్లు, కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం, ఇండ్ల స్థలాలు, గ్రామాలకు బస్సు, మురికి కాల్వల నిర్మాణం ఇలాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఈ సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరుయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి మార్చి 29న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ధర్నాకు ప్రజలు పెద్దఎత్తున రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అనంతరం చిన్న కొండూరు గ్రామాలలో ప్రజా నాట్య మండలి చైతన్య కళాయాత్ర ఆధ్వర్యంలో నోటు తీసుకొని ఓటు వేయొద్దంటూ ప్రచారం నిర్వహించారు.ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య ,ఇర్లపల్లి ముత్యాలు, గెంటేపాక శివ, మాజీ ఎంపీపీ మర్రి రాంరెడ్డి, ఎండి.పాషా, గోశిక కరుణాకర్,మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మందోల్లగూడెం ఉమ్మడి శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం, అవ్వారు గోవర్ధన్, మాజీ సర్పంచ్ బూరుగు చంద్రకళారెడ్డి, రాఘవరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, నీలా అంజయ్య, జక్కిడి రమణారెడ్డి ,లక్ష్మయ్య, లింగస్వామి, దేవేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాలయ్య, లక్ష్మారెడ్డి, శ్రీను, బాలరాజు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కుటుంబ సమేతంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు జితేందర్ దంపతులకు ఆశీర్వచనాలు చేశారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు జితేందర్ దంపతులకు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బంగారు తాపడం జరిగిన తీరును ఆలయం యొక్క విశిష్టతను తెలుసుకొని బంగారుతాపడం పనులను చూసి ఎంతో సంబరపడిపోయానని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, ప్రధాన కార్యదర్శి వాజిద్,డొంకెన వెంకటేశం యాదగిరిగుట్ట



మండల అధ్యక్షులు ఉప్పునూతల రాజశేఖర్, మండల అధ్యక్షులు జార్తాళ రాజు, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ సేవా అధ్యక్షులు రంగా అంజనేయులు, యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షులు అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను నమ్మొద్దు

- మూఢ నమ్మకాల నిర్మూలనా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు

నవతెలంగాణ-మోటకొండూరు



మూఢనమ్మకాలను ప్రజలు నమ్మొద్దని మూఢ నమ్మకాల నిర్మూలనా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సైన్సు ఇంత అభివృద్ధి చెంతుతున్న కాలంలో కూడా ఇలాంటి నమ్మకాలు నమ్మి భయపడ వద్దన్నారు.అందులో పెట్టిన పదార్థాలు ఎల్లిగడ్డ,పసుపు,బట్ట, అగరుబత్తి, కొబ్బరికాయలు, నిమ్మకాయలు ఇవన్నీ రోజు మనం ఇంట్లో వాడే పదార్థాలే అన్నారు. వాటికి ఎలాంటి మహిమలు,శక్తులు ఉండవని తెలిపారు. మూఢనమ్మాకాలను ప్రోత్సహి ంచవద్దని తెలిపారు. ఇలాంటివి ఎవరో కావాలని ఆకతాయిలు చేస్తూ ఉంటారని తెలిపారు.దానికి కారణాలు ఏదైనా కానీ ప్రజలు ఇలాంటి నమ్మకాలని పూర్తిగా నమ్మడం మానేస్తే వారి ఆటలు సాగవని తెలిపారు.



బంజారాలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

నవతెలంగాణ-తుర్కపల్లి

హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తుర్కపల్లి మండలం బిల్యానాయక్‌తండాలో గిరిజన మహిళలు,యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హెలీ సంబురాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గిరిజన మహిళలు రంగులు పూశారు.అలాగే,మహిళతో కలిసి డ్యాన్స్ చేశారు. డప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు.కులం ,మతం చిన్న పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనే వేడుకహోలీఅని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ప్రజలకుహోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గోకారంకు చెందిన ఎర్ర రామాంజి,ఎర్ర శ్రీశైలం ఆ గ్రామంలోని మూసి పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల ను పట్టుకొన్నారు.అనంతరం అదే గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన సుమారుగా 35 టన్నుల ఇసుక డంపును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై యుగేందర్ తెలిపారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలో హోలీ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో శుక్రవారం చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ రకరకాల రంగులతో హోలీ ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు. రాజకీయ నాయకులు సైతం హోలీ సంబురాల్లో మునిగితేలారు.అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కుటుంబసభ్యులు సైతం హోలీ పండుగ సంతోషంగా జరుపుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు హోలీ ఆడగా అంతకు ముందు రోజు కామున్ని దహనం చేశారు.ఈ ఏడాది హోలీ యువతలో ఒక ప్రత్యేకమైన ఆకర్షణే కాకుండా సత్సంబంధాలను మెరుగుపర్చే రీతిలో ఈ రంగుల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండలంలో హోలీ వేడుకలు నిర్వహించారు.పిల్లలు, వృద్ధులు,యువకులు వయస్సుతో తేడా లేకుండా తమ బతుకులు ఈ ఏడాది కలర్‌ఫుల్‌గా ఉండాలని రంగులు చల్లుకున్నారు.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చౌటుప్పల్:చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల్, తంగడపల్లి, లింగోజిగూడెం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం, లక్కారం గ్రామాల్లో హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, చిన్నారులు, మహిళలు, యువతులు ఉదయం నుండే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదే విధంగా మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద స్నేహ యూత్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాల్లో భాగంగా చిన్న పిల్లలతో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. నృత్యాలు చేశారు. ఉట్లు కొట్టిన వారికి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ రూ.500 బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పరమేశ్‌గౌడ్, ఆదిమూలం శ్రీనివాస్, మామిడి రాములు, శివ, చింతల శశిధర్‌రెడ్డి, వరగంటి వెంకటేశ్‌గౌడ్, యాట కిరణ్, రాకేశ్, పాలకుర్ల గణేశ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణం, మండలంలోని పలు గ్రామాలలో హోలీ పర్వదిన వేడుకలు ఉత్సాహపూరితమైన వాతావరణంలో పిల్లలు, పెద్దలు ,మహిళలు ,యువతతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యూత్ అసోసియేషన్లు, వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు, మండలంలో, పట్టణంలోని పలువురు స్థానికులు హోలీ పండుగ వేడుకల సందర్భంగా రంగులు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఆలేరు పట్టణంలో రెండు రోజుల నుంచి పట్టణంలోని మండలంలోని గ్రామాల ప్రజలు వచ్చి 50 రూపాయల నుండి 200 రూపాయల వరకు కొనుగోలు చేశారు. రంగులు చల్లుకునేందుకు ప్లాస్టిక్ పరికరాలు జోరుగా అమ్మకాలు జోరిగా జరిగాయి.గురువారం రాత్రి కాముని దహనం ఆలేరు మండల కేంద్రంలో, పలు గ్రామాలలో ప్రధాన సెంటర్ల వద్ద గురువారం రాత్రి పనికిరాని అటువంటి మూలకు పడేసిన కర్రలు ఇతర సామగ్రితో కామ దహనం చేశారు. శుక్రవారం జరిగే హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముందు రోజు కామ దహన కార్యక్రమం నిర్వహించారు. మిఠాయిలు పంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య , మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్, ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డితో పాటు, మండల స్థాయి నాయకులు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, సందుల సురేష్, నీలం వెంకటస్వామి, ఘనగాని శంకర్, బేతిరాములు, డాక్టర్ మురహరి, పుట్ట మల్లేశం, కొలుపుల హరినాథ్,ఎంబ నరసింహులు,ఎలుగల కుమారస్వామి, సముద్రాల శ్రీనివాస్, కే.సాగర్‌రెడ్డి, జి.నాగరాజు, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, పత్తి వెంకటేష్, బందెల సుభాష్, మల్లేశం, కే అంజనేయులు, సంతోష్,బండి నాగయ్య, బేతి కృష్ణ హరి, బడుగు జహంగీర్, పాన్‌షాప్ శ్యామ్, మురారిశెట్టి రాజేశ్వర్, ఐడియా శ్రీనివాస్, కొయడ శ్రీనివాసు, పోతుఎల్లయ్య, అంజన్‌కుమార్, సారాబుసంతు, నందగంగేష్, ద్వారపురమణ,ఎ శ్రీనివాస్,నాగరాజు,బింగి నరసింహులు,రవీందర్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



ఆలేరులో..



చౌటుప్పల్‌లో..



చౌటుప్పల్‌లో..



సంస్థాన్‌నారాయణపురంలో..



మోటకొండూరులో..

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | మార్చి 15, 2025 | www.navatelangana.com

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పోరు యాత్ర

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిపారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో



జుట్టుకొండ కళమ్మ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి సీపీఐ(ఎం పోరుయాత్ర పేరుతో పోరాటం చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, శ్రీనివాస్, సోమయ్య, అంబటి భిక్షం, మాజీ సర్పంచ్ యామగాని వెంకటేశ్వర్లు, బోయిళ్ళ అర్జున్, శ్రీనివాస్, మండవ నారాయణ, అంబటి భిక్షం, పఠాన్ మైబెల్లి, జుట్టుకొండ కలమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసిన జగదీశ్‌రెడ్డిని సస్పెన్షన్ చేయడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ టౌన్ అధ్యక్షుడు యలపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు చెరుకు వెంకటాద్రి, వంటేపాక సుందర్, యాతాకుల సోమయ్య, రామబ్రహ్మచారి, మిథున్, వెంకన్న, మండలం కృష్ణ, మండలం సతీష్ పాల్గొన్నారు.

పల్లె వెలుగుల జాడేది..!

- రహదారి సౌకర్యం ఉన్నా పట్టించుకోని సర్కారు
- తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ ప్రజలు వేడుకోలు
- ఉచిత ప్రయాణానికి నోచని మహిళలు
- తమ సమస్య పరిష్కరించాలంటూ విన్నపం

మారుతున్న కాలానికి అనుగుణంగా కంకర రోడ్లు కాస్త బీడీ రహదారులుగా మారాయి. కానీ అందుకు తగ్గట్టుగా బస్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రోడ్లు బాగా ఉన్న ప్రతి గ్రామానికి పల్లె వెలుగుబస్సు నడపాల్సి ఉన్నా వాటి జాడలే లేకపోవడంతో ఆటోలే దిక్కుమవుతున్నాయి. నేటికి చాలా గ్రామాలకు బస్సులు రాకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఆయా గ్రామాల మహిళలకు అందని ద్రాక్షగా మారింది. గత ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టీసీ అధికారులు చెప్పిన నేటికీ ఆ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించలేదు.పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి రాలేక ఆర్థికగా నష్టపోతూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజలు, విద్యార్థులు ఆటోలలో ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది.ఈ గ్రామాలకు బస్సు నడపాల్సిన అధికారులు ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం, తాస్కానీ గూడెం, శిర్దపల్లి, గొల్లగూడెం, మునుగోడు మండలం కొరటికల్ ఈ గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేకప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల మహిళలు, విద్యార్థులుఉచిత బస్సు సౌకర్యానికి మూసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి ఎంతోమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే ఆటోలలో బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఓటేసి గెలిపించామని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా గ్రామాల బస్సు సౌకర్య ఇబ్బందులు గుర్తించి వెంటనే అమలు



చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఈ సమస్యపై మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, ప్రజలుప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

శిర్దపల్లి, కొరటికల్‌కు బస్సును పునరుద్ధరించాలి బండ నిర్మలమ్మ, (శిర్దపల్లి, వాస్తవ్యులు)

గతంలో శిర్దపల్లి గ్రామం నుండి నల్గొండ మీదుగా బస్సు ఉండేది. మళ్లీ పునరుద్దరించాలి..మా గ్రామం నుండి చండూరుకు, మునుగోడుకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదు.పని నిమిత్తం ఆటోలోనే వెళ్లాల్సి ఉంది. ఫ్రీ బస్సును మేము వినియోగించుకోలేకపోతున్నాం. అధికారులు స్పందించి మాకు బస్సు ఏర్పాటు చేయాలి.

శిర్దపల్లి, కొరటికల్ మీదుగా బస్సు నల్గొండకు వెళ్లాలి

సీపీఐ(ఎం) మండలకార్యదర్శి-జెర్రిపోతుల ధనుంజయ

గతంలో ఈ ప్రాంతం మీదుగా శిర్దపల్లి, కొరటికల్ మీదుగా బస్ నల్గొండకు వెళ్ళేది. పాఠశాల, కళాశాల విద్యార్థులకు, గ్రామస్తులకు కొంత ఆసరాగా ఉండేది. ప్రస్తుతం విద్యార్థులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సర్వేలో భాగంగా బస్సు సమస్యలు తమ దృష్టికి వచ్చింది.బీటీరోడ్డు సౌకర్యం ఉంది. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులకు కూడా చెప్పాం.అధికారులు స్పందించి బస్సు ఏర్పాటు చేయాలి.

40.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

- అన్ని మండలాలలో 39 డిగ్రీలకు పైగానే నమోదు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో పలు మండలాలో ఎండలు దంచికొడుతున్నాయి. అన్ని మండలలో శుక్రవారం 39 డిగ్రీలకు పైగానే ఉష్ణగ్రత నమోదైందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఇప్పుడే ఇంతలా ఎండలు కొడితే.. రాబోయే ఏప్రిల్, మే నెలల్లో ఇంకా ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో పలు మండలాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఎండల తీవ్రత రోజురోజుకీగా పెరిగిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు నారాయణపురంలో 40.5 డిగ్రీలు, బొమ్మలరామారం 40.1డిగ్రీలు, గుండాల 40 డిగ్రీలు, మోటకొండూరు, ఆత్మకూర్ మండలాలో 39.9 డిగ్రీలు, ఉండా మిగిలిన మండలాలలో 39 డిగ్రీలకు దాటేశాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న జిల్లాల్లోని ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచిస్తోంది. ముఖ్యంగా పిల్లలు, వద్దులు బయటకు రావొద్దని సూచిస్తోంది.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. గ్రామంలో రహదారిపై పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న పంచాయితి ఎన్నికలలో జనసేన పార్టీ తరుపున మా పార్టీ అభ్యర్థులను నిలబెట్టి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో జనసైనికులు సుందరి.గిరి ప్రసాద్, సతీష్ నాగరాజు శ్రీహరి అనిల్ నరేందర్ సైదులు,సైదా పాషా ,మణి వర్మ, బత్తిని మహేష్ గౌడ్, కారింగుల అంజయ్య జనసైనికులు పాల్గొనటం జరిగింది.

జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెలే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవిగా ఉన్నాయని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ పద్మ అన్నారు.ఆలేరు మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా సభ్యుల సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశంలో గవర్నర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న సమయంలో బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన తీరును ఖండించారు. పార్లమెంట్‌లో అసెంబ్లీలో స్పీకర్ హెూదాలో ఉన్న వారిని గౌరవించాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అహంకార ధోరణితో స్పీకర్ ని ,ఈ సభ నీ సొంతం కాదు అనే పదాన్ని ఏకవచనంతో మాట్లాడి అవమానించారని చెప్పారు. జగదీశ్‌రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పి.అనిత , వనజ, మహిళా సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్స్యూమర్ కార్నివాల్ సదస్సులో పాల్గొన్న బొద్దుల నగేశ్‌కుమార్

నవతెలంగాణ-రాజపేట

లాలాపేట ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మార్చ్ 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కన్స్యూమర్ కార్నివాల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ సభ్యులు వివిధ జిల్లాల నుండి హాజరై బీఐ ఎస్, సీఆర్ఓ అవగాహనా సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం రిటైర్డ్ జస్టిస్ ఎంఎస్కే జైస్వాల్, కన్స్యూమర్‌రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు బ్యూరో ఇండియన్ స్టాండర్డ్స్ చైర్మెన్ డాక్టర్ సతీష్, డైరెక్టర్ హరీష్, ఎఫ్ ఎస్ ఐ రిటైర్డ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి లు పాల్గొని వినియోగదారులకు వారికి జరిగే నష్టాలు ఉండవలసిన అవగాహన, ఎక్కడ సమస్యలు ఎదురవుతున్నాయని, వాటిని ఎక్కడ పరిష్కరించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ కమిటీ సభ్యులు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన వాలంటీర్స్, వినియోగదారులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

నవతెలంగాణ-రాజపేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, అమలు కానీ హామీలపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు తెలియజేస్తున్న మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి ని పథకం ప్రకారం సెషన్ మొత్తం సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేశ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. ప్రశ్నించే గొంతును సస్పెండ్ చేయడం సమంజసం కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా హోలీ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

రంగుల పండుగ హెూలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉండ్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక సాయి త్రివేణి డిగ్రీ కళాశాల వద్ద ప్రముఖ న్యాయవాది ఊర గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు.అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా ఉండాలనే సందేశాన్ని ఇచ్చే పండుగ హెూలీ అని అన్నారు.హెూలీ రంగుల శోభ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం రంగుల పండుగ అని పేర్కొన్నారు. మళ్లీ వచ్చే సంవత్సరం ఇదే విధంగా పండుగను జరుపుకోవాలని కోరారు. న్యాయవాది ఊర గాయత్రి మాట్లాడుతూ రంగుల హెూలీ లాగా ప్రజల జీవితాలు ఆనందమయంగా ఉండాలని పేర్కొన్నారు. పురాతన కాలం నుండి ఈ హెూలీ వేడుకలు నిర్వహిస్తున్నారని, మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పల రమేష్, పుట్ట వెంకన్న, ఉప్పల భాగ్యరేఖ, గాయం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో హోలీ వేడుకలు..

శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులతో కలిసి ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెూలీ పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని రెండు లక్షల రుణమాఫీని చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిందన్నారు. హెూలీ రంగుల మాదిరి రైతుల జీవితాల్లో నూతన వెలుగులు ప్రసరించాలన్నారు. సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి శాసనసభలో దళిత స్పీకర్ ను ఏక వచనంతో పిలవడం దుర్మార్గమన్నారు. వెంటనే జగదీశ్ రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉండ్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు షఫీ వుల్లా, వెలుగు వెంకన్న, జ్యోతి



కరుణాకర్, వల్దాసు దేవేందర్, నాయకులు పిల్లల రమేష్ నాయుడు, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలి: 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హెూలీ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ మూన్ స్కూల్‌లో లయన్స్ స్ఫూర్తి క్లబ్, బ్యూటీ పార్లర్, టైలర్స్ అసోసియేషన్, మహిళ టీచర్లు ఆధ్వర్యంలో జరిగిన హెూలీ వేడుకలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెూలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ జీవితాల్లో కష్టాలన్నీ తొలగి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని పేర్కొన్నారు.హెూలీ వేడుకల్లో మహిళలు అందరితో కలిసి పాల్గొని నూతన ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు ప్రమీల, వర్దెల్లి పద్మలీల, సంఘమిత్ర, చామకూరి పద్మ, మాజీ సర్పంచ్ వాంకుడోతు పద్మ రోజా, వాసా ఉమరాణి, తోట కవిత,ఇంద్ర, జ్యోతి, అంజలి, మాధవి, విజయలక్ష్మి, సైదమ్మ, సువర్ణ లక్ష్మి, మంజుల, హేమ తదితరులు పాల్గొన్నారు.

సప్తవర్ణాల్లోని ఒక్కో రంగు జీవితానికి సూచిక: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

హోలీ రోజున ప్రజలు చల్లుకునే సప్తవర్ణాల్లోని ఒక్కొక్క రంగు జీవితానికి ఒక్కో సూచికగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో లంబాడీ నాయకులు, ఉద్యోగులతో కలిసి ఆయన ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు



చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తవర్ణాల్లోని ఎరుపు రంగు ప్రేమ, అభిరుచి, భావోద్వేగానిలు, అనుబంధాలకు, పసుపు రంగు శాంతి, ఆనందం, శ్రేయస్సుకు ప్రతీక అని, పచ్చ రంగు విజయానికి, తాజాదనానికి, పంట పొలాలు, ప్రకృతి, సౌభాగ్యతలకు, నీలి రంగు నమ్మకం, విశ్వాసం, విధేయత, గౌరవానికి, తెలుపు రంగు శాంతి, మంచితనం, స్వచ్ఛతకు, కాషాయ రంగు సానుకూలత, ప్రకాశవంతమైన వెలుగు, సృజనాత్మకత, ఆకర్షణ, సాహసంకు ప్రతీకలకుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ధరావత్ వీరన్న నాయక్, డాక్టర్ రమేష్ నాయక్, భూక్య పాండు నాయక్, పాతులోతు ధారాసింగ్ నాయక్, వాంకుడోతు వెంకన్న నాయక్, డాక్టర్ గిరిధర్ నాయక్, డాక్టర్ విద్యాసాగర్ నాయక్, డాక్టర్ ఉపేందర్ సింగ్, జాటోతు రాజేష్ నాయక్, అజయ్ నాయక్, మాత్య నాయక్, మంగ్తా నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మహేష్ నాయక్, నాగు నాయక్, ధరావత్ లాలు నాయక్, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సహజ రంగులతో హెూలీ జరుపుకోవాలి: సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్

సహజ, ఆర్గానిక్ రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవడం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా మంచిదని సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సహజ రంగులతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మానికి హానికరమైన రంగులతో హెూలీ జరుపుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలతో పాటు నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహజరంగులతో హెూలీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సహజ రంగుల ప్రాముఖ్యతను వివరిస్తూ ట్రస్ట్ సభ్యులు హెూలీ వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోలీ: మార్కెట్ కమిటీ చైర్మెన్ వేనారెడ్డి

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోలీ పండుగ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. హోలీ పండుగ పురస్కరించుకొని శుక్రవారం హైదరాబాద్‌లో కాలని వాసులతో కలిసి హోలీ ఆడిన అనంతరం ఆయన మాట్లాడారు. మానవత విలువలను కాపాడుకుంటూ ఒకరినొకరు గౌరవించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు.రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సహజ, ఆర్గానిక్ రంగులతోనే వేడుకలను జరుపుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలను జరుపుకోవాలని హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

వారసత్వ పండుగలను కొనసాగించాలి: బీఆర్ఎస్ నాయకులు

పురాతనకాలం నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాల్లో భాగంగా నిర్వహించే వారసత్వ పండుగలను భవిష్యత్ తరాలు కొనసాగించాలని జిల్లా బీఆర్ఎస్ నాయకులు నెమ్మాది భిక్షం, జీడి భిక్షం, వల్దాస్ జాని(జే)లు అన్నారు. హెూలీ పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళపాటు కొనసాగిన హెూలీ వైభవం ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల ప్రసాద్, ఉపేందర్, మాజీ సర్పంచ్లు సుధాకర్, నెమ్మది నగేష్, బొడ్డు వినోద్, మల్లేష్, నెమ్మాది వీరబాబు, మంద కమలాకర్, తిరుమలేష్, కనుకు రేణుక, శ్రీను, సూరారపు జానయ్య, గోగుల నగేష్, అనుములపురి జానయ్య, నెమ్మాది క్రిష్ణ, నర్ర పరమేష్, కోడి రవి తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: పట్టణంలోని భవానినగర్ ముడియాల భరత రెడ్డి వీధిలో భవానినగర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో రంగుల హెూలా హెూలీ సంబరాన్ని అంబరాన్ని అంటే విధంగా హెూలీ పండుగను జరుపుకోవడం జరిగింది.హెూలీ జరుపుకోవడం యూత్ సభ్యులకు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఘనంగా నిర్వహించిన హెూలీ సంబరాలలో ప్రతి ఒక్కరు ఆనంద సంతోషాలతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని అదేవిధంగా హెూలీ పండుగ సందర్భంగా యువత ఆడంబరాలకు గాని యువత వేగంగా బైకులు నడపటం విన్యాసాలు చేయటం వంటివి చేయకుండా ఇంటి వద్ద స్నేహితులు కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని కోరారు. కుల మతాలకు మతసామరస్యానికి ప్రత్యేకగా హెూలీ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని అన్నారు. చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హెూలీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల వెంకటేశ్వర్లు,తాటి మురళి, సామినేని రామకృష్ణ,కోట నాగరాజు,ప్రశాంత్,పుల్లయ్య,భవాని నగర్ బాయ్స్ యూత్ సభ్యులు మాతంగి గగన్ తేజ్,తాటి సంజయ్,నిఖిల్,చైతన్య రెడ్డి, భువన,హర్షిత్ గుప్తా, గణేష్, అజీజ్, అఖిల్, ఉదయ్, భవిత్, నవనీత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు కుల, మతాలకు, రాజకీయాలకు, అతీతంగా శుక్రవారం హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులను చల్లుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బిజెపి జిల్లా నాయకులు కాప రవికుమార్ మద్ది సంజీవ రెడ్డి వివిధ గ్రామాల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి: ఆనందోత్సవాలతో రంగుల హెూలీ పండుగను మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరు రంగులను జల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలునాయకులు పార్టీ నాయకులు హెూలీ శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు.

చిలుకూరు: మండలంలోని 17 గ్రామాలలో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బావ బామ్మర్దులు, వదిన మరదల్లు మండలంలోని 17 గ్రామాలలో చిన్నపిల్లల దగ్గర నుండి పెద్ద వయసు గల వారి దాకా హెూలీ సంబరాలు వివిధ రకాల రంగులతో ఘనంగా నిర్వహించుకున్నారు.

చివ్వెంల: మండలంలోని అన్ని గ్రామాల్లో హోలి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

మద్దిరాల: మండలంలోని అన్ని గ్రామాల్లో హెూలీ పండుగ ను చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.సాంప్రదాయ రంగులతో యువతి యువకులు ఘనంగా నిర్వహించుకున్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువతీ యువకులు పిల్లలు స్త్రీలు చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు జల్లుకుంటూ సంబరంగా కేరింతలతో ఆనందోత్సవాల మధ్య వేడుకలు చేసుకున్నారు. యువత కేరింతలతో నృత్యాలు చేస్తూ సంబరాల్లో మునిగి తేలిపోయారు. ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులను జల్లుకుంటూ ఆనందంగా వేడుకలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా మద్యం షాపులను అధికారులు మూసి వేయించారు, పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. రంగుల వేడుకలలో అతిగా ప్రవర్తించవద్దని బాటసారిలతోపాటు వాహనాలపై తిరిగే వారిపై రంగులు సల్లొద్దని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

హుజూర్‌నగర్: పట్టణంలో శాంతియుతంగా హెూలీ సంబరాలను యువతి యువకులు నిర్వహించుకున్నారు ఉదయం సమయంలో రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు పట్టణ ప్రధాన వీధిలోను స్నేహితుల వద్ద మరియు ఇతర ముఖ్యమైన వీధి కూడలి లో హెూలీ సంబరాలను నిర్వహించుకున్నారు.

భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లాలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి శుక్రవారం ఉదయం వాకర్స్ నుండి ప్రారంభమైన వేడుకలు సాయంత్రం ఉపాధి పనులను ముగించుకొని ఇంటికి చేరుకున్న ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం అర్ధరాత్రి కాముని కాల్చి పలు చౌరస్తాల వద్ద డీజేలు ఏర్పాటు చేశారు. ఎవరికి వారు పాటలు బాక్సులు పెట్టుకొని రంగులు చల్లుకుంటూ ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. చాలామంది ఫామ్ హౌస్‌లోకి వెళ్లి గ్రూపులుగా హోలీ సంబురాలు నిర్వహించుకున్నారు.



హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మెన్ జహంగీర్

మున్సిపల్ పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన పుర ప్రముఖులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఆడిన హోలీ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు. పలువురితో కలిసి ఆటపాట ఆడి వారిక హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు.వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు పుర ప్రముఖులు పోతంశెట్టి కరుణాకర్, దాత్రక్ దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, బెండ శ్రీనివాస్, పిట్టల బాలరాజు, బచ్చురాజు, నాకోటి రాము, సుధాకర్ జెర్సీ, పూస సత్యం, నువ్వుల నర్సింహ, దేవేందర్ తదితరులు పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో....

బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, ప్రముఖ న్యాయవాది కౌన్సిలర్ నాగారంఅంజయ్య, భువనగిరి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హోలీకి భారీ బందోబస్తు..

భువనగిరి పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా మసీదు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మసీదు చుట్టు రక్షణగా పరదాలను ఏర్పాటుచేశారు. శుక్రవారం హోలీ వేడుక కావడం, నమాజ్ వేడుకలు నిర్వహించనుండడంతో పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలను చేపట్టారు. గురువారం నుంచి భువనగిరి పట్టణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని మసీదులపై రంగులు పడకుండా, ఉద్రిక్తతలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ప్రార్ధనలు లోపు హోలీ వేడుకలను పూర్తి చేసుకోవాలని ఇప్పటికే అధికారులు శాంతి కమిటీలో సమావేశంలో నిర్వహించారు.

రాజపేట: మండలంలో రంగుల పండుగ హెూలీ వేడుకలు శుక్రవారం



జోరుగా హుషారుగా సాగింది. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. వయోభేదం లేకుండా చిన్నారులు పెద్దలు, వృద్ధులు కలిసి హోలీ పండుగను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సందర్భంగా రాజపేట ఎస్సై అనిల్ కుమార్ సంప్రదాయ రంగులను చల్లుకోవాలని సూచించారు. డబ్బు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగింపు జరుపుకుంటూ నృత్యాలు చేసుకుంటూ 'హ్యాపీ హోలీ' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్‌గౌడ్ జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ప్రజల్లో ఐక్యత స్నేహభావం రంగుల పండుగ ద్వారా మరింత పెరుగుతుందని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. రాజపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బీజేపీ మండల అధ్యక్షులు మేకల రమేష్, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ మండల ప్రజలకుహోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మండల వ్యాప్తంగా. మున్సిపల్ పట్టణ కేంద్రంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు రంగురంగుల కలర్స్‌తో రంగులు పూసుకున్నారు 11వ వార్డులో.హోలీ సంబరాలను నిర్వహించారు.

ప్రజా పాలనలో స్వేచ్ఛగా హోలీ పండుగ

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

గడిచిన సంవత్సరాలలో ప్రతిసారి హోలీ పండుగకు నాపై కేసు ఉండేదని, నేడు వాటన్నింటిని ఛేదిస్తూ స్వేచ్ఛగా ప్రజాపాలనలో హోలీ పండుగ జరుపుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకొని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయం నుండి మెయిన్‌సెంటర్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ హోలీ పండుగను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కక్ష సాదింపు చర్యలకు తావు లేదన్నారు.రాజకీయ విమర్శలే తప్ప వ్యక్తిగత విమర్శలు ఉండవన్నారు. నియోజకవర్గంలోని నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీలను ఆదర్శ మునిసిపాలిటీగా



తీర్చిదిద్దుతానన్నారు.త్వరలో ఐటిపాముల లిఫ్టుపంపు హౌజ్ పనుల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధరరావు, నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, యాస కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో నార్కట్‌పల్లి పట్టణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

'అంగట్లో అన్నీ ఉన్నా-అల్లుని నోట్లో శని' అన్న తీరు స్థానికులే ఎమ్మెల్యేలుగా ,మంత్రులుగా ఉన్నా నార్కట్‌పల్లి పట్టణం అభివృద్ధి అంతంత మాత్రమే. పోరాటాల ఖిల్లా-నల్లగొండ జిల్లా పట్టణానికి కేవలం 18 కిలోమీటర్లు దూరంలోనే ఉన్న దేశంలోని వివిధ రాష్ట్రాల వాళ్లకు ఉపాధిని కల్పిస్తున్న నార్కట్ పల్లి పట్టణం నిజంగా చెప్పాలంటే వివిధ రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది.

నీళ్లు కొనాల్సిందే..:

ముఖ్యంగా ప్రజల ఆరోగ్యపరంగా చూసుకున్నట్లయితే తాగునీరు లేక ఇప్పటికీ ప్రైవేటు ప్లాంట్ల వద్ద కొనుక్కొని తాగుతున్నారు. అది మంచి నీరు అనే భ్రమలో ప్రైవేట్ ప్లాంట్ల వారు సరిగా ఫిల్టర్ అయినా కాకున్నా సప్లై చేస్తున్న నీటిని తాగి జీవనాన్ని గడుపుతున్నారు

అంతంత మాత్రమే విద్యారంగం..:

పట్టణంలో విద్యా రంగంలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే . ముఖ్యంగా 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత కట్టడంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నడిపిస్తున్నారు. పాఠశాల స్థితిగతులను చూసినట్లయితే రూపు రేఖలులేని గదులతో పాఠశాలను నెట్టుకొస్తున్నారు. కొన్ని తరగతిగదులు పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలి పోవడానికి సిద్ధంగా ఉన్నుంది. ఆ గదులకు పూర్తిగా తాళాలు వేసి మూసివేసిన పరిస్థితి కనిపిస్తుంది



.మారుమూల ప్రాంతాల్లో ఆధునికమైన కట్టడాలతో పాఠశాల భవనాలు కనిపిస్తే నార్కట్ పల్లి ప్రజలకు అది అందని ద్రాక్షే. ప్రాథమిక పాఠశాలలు రెండు ఉన్నప్పటికీ అందులో ఒక దానిలో ఒకే గదిని తరగతిగదిగా, కార్యాలయంగా, స్టోర్ రూమ్ గా వాడుతున్న పరిస్థితి. జూనియర్ కళాశాల విషయంలో సొంత భవనం లేదు

కోల్పోయిన పూర్వ వైభవం.

నిజాం కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిగా కట్టినటువంటి గర్వంగా చెప్పుకునే డిపోయే నార్కట్‌పల్లి బస్సు డిపో గత ప్రభుత్వం పుణ్యమా అని చావు తప్పి కన్నులొట్ట పోయిన చందంగా బస్సు డిపో కాస్త ఉన్న బస్సులను సిబ్బందిని కుదించి బస్టాండ్‌గా మార్చి నామమాత్రమైన బస్సులతో కళ లేకుండా చేశారు. వాస్తవానికి బస్సు డిపోకిచుట్టూ ఎంతో స్థలము వృధాగా ఉన్న విషయం చెప్పుకోవడానికి బాధాకరం రోడ్డు విషయానికి వచ్చినట్లయితే గత పాలనలో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు నత్త నడకగా నడుస్తూ స్తంభించిపోయాయి పలుమార్లు స్వచ్ఛంద సంస్థలు విపక్షాలు స్థానికులు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఫలితం శూన్యం వ్యాపార సముదాయం నిర్మాణం జరిగేనా.: పట్టణ కేంద్రంలో సరియైన మార్కెట్ కేంద్రం లేకపోవడం వల్ల చిరు వ్యాపారులు నానా యాతనలు పడుతున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా పక్కా భవన సముదాయం నిర్మిస్తే రోడ్డు విస్తరణలో ఎలాంటి మార్పు చేర్పులు జరుగుతాయో అని వ్యాపారస్తులు సాహసం చేయలేకపోతున్నారు. చివరగా కుల మతాల కతీతంగా పార్టీ లభేదం లేకుండా స్థానికులు నార్కట్ పల్లి అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ఒక ప్రత్యేక అధికారిని నియమించి సాధ్యమైనంత త్వరలో నార్కట్‌పల్లి పట్టణ సమస్యలనుపరిష్కరించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఎస్సై తిట్టాడని మహిళ ఆత్మహత్యాయత్నం !

నవతెలంగాణ-చివ్వెంల

ఇంటిస్థలం వ్యవహారంలో చివ్వెంల ఎస్సై మహేష్ అసభ్యపదజాలంతో తిట్టాడని ఆరోపిస్తూ ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలు వల్లాల రమణ తెలిపిన వివరాల ప్రకారం.. కుడకుడలో తమ ఇంటి పక్కనున్న వల్లాల సురేష్, వల్లాల నరేష్, కొత్త శైలజ భర్త సైదులు ఈ కుటుంబాల మధ్య ప్రహరీ విషయంలో ఈనెల 7న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకునేందుకు ఈనెల 15న వాయిదా ఉంది. 14న గురువారం ఎస్సై మహేష్ కుడకుడలోని కొత్త సైదులు ఇంటి ముందు నిలబడి వారికి అనుకూలంగా వ్యవహరించి ప్రహరీ నిర్మించేందుకు సహకరించారని ఆరోపించారు. అదే సమయంలో తన భర్త జానకిరాములుకు అనారోగ్యం కారణంగా తమ చిన్న కొడుకు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకువెళ్ళాడని, ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రహరీ నిర్మించడం సరైనది కాదని ఎస్సై మహేష్‌ను అడగగా తన ఇష్టానుసారంగా బూతులు తిట్టినట్లు ఆరోపించారు. అదే సమయంలో ఎస్సై తిట్టిన మాటలకు ఇరుగు పొరుగు



వారు నవ్వడంతో మనస్థాపానికి గురై బతకడం ఇష్టం లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు రమణ కొడుకు శివ రామకృష్ణ తెలిపారు. ఈ విషయమై ఎస్సై మహేష్‌ను వివరణ కోరగా.. శివరామ కృష్ణపై ఫిర్యాదు రావడంతో తాను విచారణ చేయడానికి కుడకుడలోని వల్లాల రమణ ఇంటికి వెళ్ళానని, అదే సమయంలో కొత్త సైదులు అతని భార్య శైలజ ప్రహరీ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అప్పుడు రమణ గొడవ చేస్తుండగా ఇప్పుడు గొడవలు పెట్టుకోవద్దు అని సర్దిచెప్పే ప్రయత్నం చేసి వెళ్ళిపోయినట్టు తెలిపారు. రమణ ఆత్మహత్యాయత్నం విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మహేష్ పేర్కొన్నారు.

ఇది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన

- మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తుంది ప్రజాపాలన కాదని నియంతృత్వ పాలన అని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీ నివాస్‌రెడ్డిలు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచనల మేరకు శు క్రవారం పట్టణంలోని రెడ్డికాలనీ బీఆర్ఎస్ కార్యాలయం నుంచి నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని సాగర్‌రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ బడ్జెట్ సెషన్ వరకు సస్పెండ్ చేసినందున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషన్లు, ఢిల్లీకి పంపే మూటలు సభలో చర్చకు రావద్దనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు శిక్ష తప్పదన్నారు. ప్రజలకు 420 హామీలను ఇచ్చి హామీని నిలబెట్టుకోకపోవడంతోనే బీఆర్ఎస్ ప్రశ్నిస్తుందని దాన్ని తట్టుకోలేకనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. ఒక్క గొంతు నొక్కినం తమాత్రానా పోరాటం ఆగదని, ప్రభుత్వ వైఫ ల్యాలను సభలో, బయట నిలదీస్తూనే ఉంటామన్నారు. ఇప్పటికైనా



ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై కక్షసాదింపు చర్యలకు పాల్పడకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని, జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండి. మోసిన్‌అలీ, ధనావత్ చిట్టిబాబునాయక్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, ఎండి.మగ్దూంపాషా, సాధినేని శ్రీనివాస్, ఎండి.షోయబ్, తిరుమలగిరి వజ్రం, ఎండి. మాజీద్, ఆంగోతు హాతీరాం నాయక్, కట్టా మల్లేష్‌గౌడ్, పీసీకె. ప్రసాద్, జెర్రిపోతుల రాములుగౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, సందేశి అంజన్‌రాజు, యర్రమళ్ల దినేష్, చందుయాదవ్, దుర్గాప్రసాద్, నంద్యాల శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు.

16న కాంగ్రెస్ బహిరంగ సభ

- రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు
- చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈ నెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, బీసీ కుల గణనలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసిందని అందుకే కృతజ్ఞతాపూర్వకంగా ఏర్పాటు చేసిన ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందున్నదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే మందుల సామేల్ సారధ్యంలో



సుమారు 1400 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేతిరెడ్డి ఆనకట్టల మరమ్మతు అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల సౌకర్యం మండలాల్లోని గ్రామాల మధ్య లింకు రోడ్ల సౌకర్యం తో పాటు మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, మాజీ మంత్రివర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి నలగొండ పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి రఘువీర్ రెడ్డి లు,చీఫ్ విప్ అవిలయ్య యాదవ్, లతోపాటు ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సభను దిగ్విజయం చేయడానికి కృషి చేయాలని కోరారు.

స్పీకర్‌పై అగ్రవర్ణ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏకవచన సంబోధనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర రైతు కమిషన్ మేంబర్ సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డీసీసీబీ మెంబర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, నాగారం మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్, తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఆకుల బుచ్చిబాబు, దాసరి శ్రీను, మల్లెపాక రామచంద్రు, నాగయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని మానాయకుంట (ఎక్స్) రోడ్డు నుండి వలిగొండ(ఎన్ హెచ్) రోడ్డు వయా గట్టు సింగారం, ధర్మారం, కోటమర్తిలో సీఆర్ఆర్ నిధులు తొమ్మిది కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను శు క్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన నాటినుండి తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా బీటీ రోడ్ల నిర్మాణం, సీసీరోడ్లు, డ్రయినేజీలాంటి అభివృద్ధి పనులతో నియోజకవర్గాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తున్నానన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు రూ.3000కోట్లతో ప్రతిపాదనలు తయారుచేసి రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డికి అందజేశానన్నారు.వాటిలో సాగునీటిపరమైన వాటికి తొలి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. తుంగతుర్తి మండలం రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా శ్రీరామ్‌సాగర్ రెండో దశ కాలువల లైనింగు కోసం రూ.250 కోట్లు , అడ్డగూడూరు మండలం ధర్మారం చెరువుకు రూ.6 కోట్లు ఇలా అనేక ప్రతి



పాదనలతో కూడిన ఫైలు పెండింగ్‌లో ఉందన్నారు. ప్రతిపాదన ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డీఈ, ఏఈలు, కాంట్రాక్టర్ వినోద్‌రెడ్డి, చేడేపల్లి రవీందర్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య, బొమ్మగాని లక్ష్మయ్య, ఇటికాల చిరంజీవి, చిత్తలూరి సోమయ్య , మానాయకుంట, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊరించి...ఉసూరుమనిపించి..

- సర్పంచ్ ఎన్నికల వాయిదాతో ఆశావహుల ఆశలు ఆవిరి
- స్తబ్దుగా పల్లె రాజకీయం
- 14 నెలలుగా స్పెషల్ పాలనతో నిలిచిన కేంద్రం నిధులు
- కుంటుబడుతున్న గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ

రెండు నెలల క్రితం ఇదిగో సర్పంచుల నోటిఫికేషన్.. అదిగో సర్పంచుల ఎన్నికలు అని జరిగిన ప్రచారంతో ఆశావహులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. దాంతో పోటీలో నిలువాలనుకున్న ఆశావహులు సంక్రాంతి పండుగకు పల్లెల్లో చేసిన సందడిని జనం ఇంకా మర్చిపోలేదు. కొన్ని గ్రామాలలో విందులు, దావత్‌లు ఇవ్వడం, యువకులను వినోదయాత్రలకు తీసుకెళ్లడంతో పాటు ప్రజల యోగ క్షేమాలు అడుగుతూ వారి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నించారు. చాలా గ్రామాలలో క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. కానీ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేయడంతో వారి ఆశలు ఆవిరయ్యాయి. మరోవైపు ప్రత్యేక పాలనతో కేంద్రం నుంచి నిధులు రాక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. దీంతో పాలన కష్టంగా మారింది.

గ్రామపంచాయతీ ఎన్నికలు వాయిదా పడడంతో పల్లెల్లో రాజకీయం స్తబ్దుగా మారింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో హడావుడి చేయడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీంతో ఆశావహులంతా అలర్ట్ అయ్యారు. గ్రామాలలో ప్రజలను కలుస్తూ వారి మద్దతు కూడగట్టుకునేందుకు చేతి చమురు వదిలించుకున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో నోటిఫికేషన్ వస్తుందని, ఆనెల చివరి కల్లా ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందన్న ప్రచారం జోరుగా సాగడంతో సంక్రాంతి సంబరాలలో సందడి చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు



ప్రకటించడంతో ఎన్నికల నోటిఫికేషన్ పడుతుందని అంతా భావించారు. ఒక్కొక్కరు లక్షలలో డబ్బులు ఖర్చు చేశారు. తీరా ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం బ్రేక్ వేస్తూ బీసీ రిజర్వేషన్లు తేలాకే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడంతో ఆశావాహుల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, అవి అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉండడంతో గ్రామాలలో రాజకీయ స్తబ్దత ఏర్పడింది. ఎక్కడివాళ్లు అక్కడే గప్ చుప్ అన్న చందంగా పల్లె రాజకీయం వేగం తగ్గడంతో ఎవరి పనులలో వాళ్లు నిమగ్నమయ్యారు.

నిలిచిన కేంద్ర నిధులు.. నిర్వహణ కష్టాలు

కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు గ్రామ జనాభా ఎస్సీ ,ఎస్టీ జనాభా ఆధారంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్రం నిధులు విడుదల చేస్తుంది. ఒక్కో గ్రామానికి 60 వేల నుంచి రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు నిధులు వచ్చేవి. ఈ నిధులతో గ్రామ అవసరాలు, జీతాలు చెల్లించేవాళ్లు. ప్రత్యేక పాలన వచ్చిన తరువాత ఒకసారి మాత్రమే కేంద్రం నిధులు వచ్చాయి. నాలుగు విడతల డబ్బులు నిలిచిపోవడంతో పల్లె పాలన కుంటుపడింది. ఒక్కో గ్రామపంచాయతీకి ఏడాది కాలంగా రూ. 3 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు నిధులు రాకపోవడంతో అత్యవసర పనులైన పారిశుధ్యం, వాటర్ వర్క్స్, వీధి దీపాల పనులకు పల్లెల్లో కొందరు నాయకులు, అధికారులు సొంత నిధులు వెచ్చిస్తున్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు మాత్రం విడుదల చేస్తుంది. అవి కూడా జనవరి నుంచి పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కో గ్రామపంచాయతీ పరిధిలో ఈ ఏడాది కాలంలో రూ.2-5 లక్షల వరకు సొంత నిధులు వెచ్చించారు. ఎస్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్లు పనులు జరుగుతుండగా, ఎమ్మెల్యేల నియోజకవర్గాల అభివృద్ధి నిధులు కొన్ని రావడంతో వాటితో కష్టంగా నెట్టుకొస్తున్నారు. నిధులకు ఇబ్బందిగా మారడంతో జిల్లాలోని పంచాయతీ కార్యదర్శిలు పంచాయతీల మెయింటెన్స్ కు అత్యవసర గ్రాండ్ విడుదల చేయాలని పై అధికారులకు లేఖలు రాశారు. పెద్ద గ్రామ పంచాయితీలలో పన్నుల రూపంలో వచ్చిన నిధులను మెయింటెన్సు కు వెచ్చిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పాలక మండలి గడువు 2024 జనవరి31 ముగిసింది. ఫిబ్రవరి 2 తేదీ నుండి స్పెషల్ అధికారుల పాలన వచ్చింది. దాదాపు 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక పాలను పొడిగిస్తున్నారు. పాలక మండలి లేకపోవడంతో కేంద్రం నుంచి రావలసిన నిధులు నిలిచి గ్రామపంచాయతీల అభివృద్ధి మెయిన్టెనెన్స్ పై తీవ్ర ప్రభావం పడుతోంది. ఒక్కో విడతలో జిల్లాకు రూ.15-20 కోట్లు కేంద్ర నిధులు వచ్చేవి. ఈ లెక్కన నాలుగు విడతలలో రూ.60-80 కోట్లు నిధులు నిలిచి పోయాయి. దేవరకొండ నియోజకవర్గంలో215 గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు ఆగిపోవడంతో గ్రామాల అభివృద్ధి అస్తవ్యస్తంగా మారింది. దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి 15వ సంఘం ఆర్థిక నిధులు రూ.6 లక్షలు వచ్చేవి. ఆ నిధులతో వీధి దీపాలు, వాటర్ వర్క్స్ ,ట్రాక్టర్ ఈ ఎం ఐ, డీజిల్, గ్రామ మల్టీపర్పస్ వర్కర్స్ జీతాలు ఇచ్చేవాళ్లు. ప్రస్తుతం కేంద్రం నుంచి వచ్చే నిధులు రాకపోవడంతో మల్టీపర్పస్ జీతాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది దీంతో గ్రామపంచాయతీలలో సొంతంగా నిధులు వెచ్చించాల్సి వస్తుంది.

వడదెబ్బకు గురై మృతి చెందిన నర్సమ్మకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

రాజపేట: రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పనిచేస్తున్న కూలీలకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని రొక్కాడితే డొక్కనిండని అనేకమంది నిరుపేదలు ఎండనక, వాననక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు.కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక, సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వంరోజు కూలి రూ.300 నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాట్టడం లేదని పేర్కొన్నారు.చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లింపులు చేయాల్సి ఉండగా నెలలు గడిచిన కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము పని ప్రదేశంలో ప్రమాదాల గురై మరణిస్తే 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించే విధంగా ప్రమాద బీమా సౌకర్యం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎండాకాలం కావడంతో పని చేసే ప్రదేశంలో . టెంట్లు వేసి, సరిపడ నీళ్ల తాగడానికి అందించి, కూలీలందరికీ ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,రామచంద్రం, రాధమ్మ,వరలక్ష్మి, పోశెట్టి ఉన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం



కోదాడటౌన్: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని మాజీ డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బాలే బోయిన పుల్లయ్య గౌడ్ కూతురు ఉమాకు రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని మిత్ర మండలి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అన్నారు. ఆర్థిక సహాయం అందజేయుటకు మిత్రమండలి సభ్యులు రూ.10వేలు, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ రూ. 5వేలు, కొల్లు వెంకటగిరి రూ.5వేలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్య బాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బోల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి,తీగల కరుణాకర్, రామారావు, నల్లూరి రవి,నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

అర్వపల్లి: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం అసెంబ్లీలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పట్ల నిరసనగా అర్వపల్లి చౌరస్తాలో కాంగ్రెస్, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండగానీ సోమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రజా సమస్యలు అసెంబ్లీ లో చర్చించకుండా ఉండేందుకే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కట్టెల మల్లేష్ ముదిరాజ్,దుబ్బాక యల్లంరాజు, గోసుల విజయ్, కసన బోయిన రాజు,మండల నాయకులు కడారి నరేష్, భైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం,భైరబోయిన వెంకన్న, లొడంగి లింగరాజు, ఖమంపాటి నరేష్, కొమారి నాగరాజు, ఉప్పుల లింగరాజు, పులిచెర్ల ప్రభు, వట్టి వెంకన్న, పులిచెర్ల పురుషోత్తం, సంపత్, కుంభం వెంకన్న, బింగి మధు, ఈదుల భరత్, అంకిరెడ్డి సందీప్, బింగి సాయి ఉన్నారు.



రేపాల లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని రేపాల గ్రామంలో గురువారం రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందు ఆలయ ఆవరణలో వందలా దిమంది భక్తుల సమక్షంలో లక్ష్మీ నరసింహస్వామి చెంచులక్ష్మి రాజ్యలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలను ప ల్లకిలో ఏర్పాటు చేశారు. డోలు సన్నాయి వాయిద్యాలు కాగడాల దీపోత్సవాలతో ఆలయ అర్చకు లు వేద మంత్రోత్సవాలతో అంగ రంగ వైభవంగా ఎదుర్కోల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో స్వామి వారి అమ్మవార్లకు సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో మాధవరం వాసి మేడ్చల్ డిసిపి నంద్యాల కో టిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ సారి క చిన్నరామయ్య,ఆలయ అర్చకు లు చిలవూరి రామకృష్ణ చార్యు లు,మండల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి,వరికల ర మేష్, చంద్రయ్య, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.